# ఎక్కడ పోటీ చేయాలి?

మూడున్నర దశాబ్దాలుగా ఉదయగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఏకచ్ఛత్రాధిపత్యం వహిస్తున్న మేకపాటి సోదరులు మారిన సమీకరణలలోనూ తమ పట్టు నిలుపుకొనేందుకు దృష్టి పెడుతున్నారు. ఏ ఎన్నికల్లో అయినా వీరు సొంత మండలమైన మర్రిపాడులో 8 నుండి 10 వేల ఓట్ల ఆధిక్యత సాధిస్తూ వస్తున్నారు. పునర్వి

**మేకపాటి అంతర్మథనం**

భజనలో మర్రిపాడు మండలం ఆత్మకూరు నియోజకవర్గంలో కలవడంతో గుండెకాయలాంటి మండలాన్ని విడవలేక పాత మండలాలను పోగొట్టుకోలేక మేకపాటి వర్గం ధర్మసందేహంలో పడింది. పునర్విభజనతో రూపురేఖలు మారిన పరిస్థితులలో ఆత్మకూరు నియోజకవర్గంలో రాజకీయం చేయాల్నా ప్రస్తుతం కొత్త మండలాలు వచ్చి చేరిన ఉదయగిరి నియోజకవర్గంలోనే వుం

కొరవ 14వ పేజీలో



నెల్లూరుకు చెందిన సంగీత విద్వాంసుడు డి.వి.సురేష్‌రావుకు కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాంసుని బిరుదాన్ని ప్రదానం చేస్తున్న పీఠాధిపతి జయేంద్ర సరస్వతి స్వామి.

# పరిహారం ఇవ్వండి!

కావలి ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ కృషితో సాధించిన గొట్టిపాటి కొండపనాయుడు కాలువ పొడిగింపు పనుల్లో భూములు పోగొట్టుకొన్న రైతులు పరిహారం పంపిణీలో అన్యాయం జరుగుతున్నదని గగ్గోలు పెడుతున్నారు. కాలువ 50వ కిలోమీటరు ప్రాంతంలో మర్రిపాడు మండలం డిసిపల్లి గ్రామ రైతులకు పట్టా భూములు

**డిసిపల్లి రైతుల లబోదిబో**

న్నాయి. భూములు కల్గిన వారికి మాటమాత్రం చెప్పకుండా కాంట్రాక్టు దక్కించుకొన్న శ్రీసూర్య కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ భారీ యంత్రాలతో గత ఫిబ్రవరి నెలలో కాలువ త్రవ్వకాలు మొదలు పెట్టింది. రైతులు ఆగ్రహించి గొడవలకు దిగడంతో పనులు నిలిచిపోయాయి. కావలి ఆర్డీవో, మర్రిపాడు తహశీల్దార్, సోమశిల ప్రాజెక్టు నాల్గవ డివిజన్ సిబ్బంది రైతుల భూములను

కొరవ 14వ పేజీలో

# దుస్థితిలో పొదలకూరు - సోమశిల రోడ్డు!

సోమశిల - పొదలకూరు రోడ్డు మార్గంలో ప్రయాణం నరకప్రాయంగా మారింది. 40కిలోమీటర్ల పొడవునా రోడ్డు మార్గం పూర్తిగా దెబ్బతిని పోయి వుండడంతో ప్రయాణీకులు పడుతున్న అగచాట్లు వర్ణనాతీతం. మోకాళ్లలోతు గుంటలతో వున్న ఈ రోడ్డుపై తిరగడం వలన వాహనాలు దెబ్బతిని పోతున్నాయి. బస్సులు ఇతర వాహనాలలో ప్రయాణించేవారు కుదుపులకు లోనవుతూ ఒళ్లు హూనం చేసుకొంటున్నారు. ఈ మార్గాన తిరిగే వాహన చోదకులు ప్రమాదాలకు గురౌతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్ళినవారు పడే

**నానాపాట్లు పడుతున్న ప్రయాణీకులు**

అవస్థలు చెప్పబన్లేదు. మరోవైపు దెబ్బతినిపోయిన ఈ రోడ్డుపై ఓవర్‌లోడ్‌తో వాహనాలు వెళ్తున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వుంటుండడంతో మరింతగా రోడ్డు దెబ్బతిని పోతున్నది. పుణ్యక్షేత్రమైన పెంచలకోన, కండలేరు, సోమశిల డ్యాములకు వెళ్లేందుకు ప్రధానరోడ్డు మార్గం కావడంతో నిత్యం వందలాది వాహనాలు వెళ్తున్నా రోడ్డును బాగు చేయాలన్న ధ్యాసే అధికారులకు లేకపోవడం వారి పనితనాన్ని తెలియజేస్తున్నది. ముఖ్యమంత్రికి సన్నిహితుడైన మంత్రి, ముఖ్యమంత్రిచే స్ట్రాంగ్ ఎమ్మెల్యేగా ప్రశంసలు అందుకొన్న ఎమ్మెల్యే ఈ రోడ్డు మార్గాన తిరుగుతున్నా రోడ్డు మరమ్మత్తులకు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



నెల్లూరు డికెడబ్ల్యు కాలేజిలో విద్యార్థినుల తల్లితండ్రులు వేచి వుండే విశ్రాంతి గదిని స్వంత నిధులతో నిర్మిస్తున్న నిర్మలా ఏజన్సీస్ అధినేత ఎస్.నరసింహారెడ్డి భూమి పూజ చేస్తున్న దృశ్యం.



ఇందుకూరుపేటలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన వారికి రుణ విముక్తి పత్రాలు అందిస్తున్న సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి.

# కలువాయిలో పెరల్స్ కలకలం

పలు ప్రైవేట్ సంస్థలు ప్రకటించే ఆకర్షణీయమైన బహుమతులు, రెండింతలు, మూడింతలు ఆదాయం వస్తుందని చెప్పే మాటలకు ప్రజలు మోసపోవడం పరిపాటిగా మారింది. పలుమార్లు ఈ సంస్థల బారిన పడి మోసగింపబడుతున్నా ప్రజలలో మార్పురావడం లేదు. గోల్డ్‌క్వెస్ట్ తదితర సంస్థలమాదిరే మరో చైన్‌లింక్ స్కీం మోసం బట్టబయలు కావడంతో జిల్లాలో కలకలం రేగింది. పెరల్స్ పేరుతో ఫైనాన్స్ వ్యవహారాలు నడుపుతున్న ఈ సంస్థపై హైకోర్టు ఆదేశాల మేరకు ఖమ్మంలోని పెరల్స్ కార్యాలయాన్ని సీజ్ చేయడంతో కలువాయి మండలంలోనూ గగ్గోలు రేగింది. మొన్న 7వేల రూపాయలతో మిహిరా డాట్

**వందల సంఖ్యలో బాధితులు**

కామ్, నిన్న 4వేల రూపాయలు చెల్లించి అలిఖ్య చైన్‌లింక్ స్కీములు కట్టి మోసపోయిన కలువాయి మండలంలోని ప్రజలు పెరల్స్‌లో వేలాది రూపాయలను డిపాజిట్ చేసి వున్నారు. ఎక్కువ మంది మధ్యతరగతి ప్రజలు పెద్ద మొత్తంలో పెరల్స్‌లో డిపాజిట్ల రూపంలో పెట్టుబడులు పెట్టడమే

కొరవ 14వ పేజీలో

# సెజ్‌కు భూములివ్వం!

పేదల భూములను కిసాన్ సెజ్‌కు కేటాయించే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ రైతులు దగదర్తి తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. మండలంలోని ఊచగుంటపాళెం, చవటపుత్తేడు, తడకలూరు గ్రామాల్లో పేదలకు సంబంధించిన భూములను సెజ్‌ల పేరుతో ధనవంతులకు కేటాయించడం ఏమిటని రైతులు అధికారులను నిలదీశారు. ఆగ్రహం కట్టలు తెంచుకొన్న రైతులు తహశీల్దార్ సురేంద్రనాథ్‌ను ఘోరావ్ చేశారు. తమకు ముందస్తు సమాచారం లేకుండా కిసాన్ సెజ్‌లకు ఇవ్వడం ఏమిటని వారు నిలదీశారు. పేదల కడుపుకొట్టి ఉన్నవారికి దోచిపెట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం స్వస్తి చెప్పా

**తేల్చి చెప్పిన దగదర్తి రైతులు**

లని పెద్దఎత్తున నినాదాలు చేయడంతో ఆ ప్రాంతం దద్దరిల్లిపోయింది..



వెంకటాచలం నుంచి కృష్ణపట్నం వరకు కొత్తగా నిర్మించిన రైలు మార్గంలో ట్రయిల్ రన్ నిర్వహిస్తున్న రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ మానస సర్కార్, ఏజిఎం సాయిప్రసాద్, ఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ ఇడి గునుపాటి మురళీకృష్ణారెడ్డి, కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు.

## ఎరువుల బస్తాలను పట్టుకొన్న రైతులు

అనంతసాగరం నుండి అక్రమంగా ఎరువుల బస్తాలను తరలిస్తున్న

కొరవ 14వ పేజీలో

# ధూమపాన ప్రియులకు కష్టాలు!



ప్రభుత్వం రూపొందించే నిబంధనలు తమకు అనుకూలంగా మలచుకొని డబ్బులు దండుకోవడంలో పోలీసులకు మించిన వారు మరొకరు వుండరు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ధూమపాన ప్రియులపై ఆంక్షలు విధించింది. బహిరంగ ప్రదేశాలలో, ఆస్పత్రులు,

### పోలీసులకు లాభాలు

ఇతరత్రా ప్రదేశాలతోపాటు బార్‌లలోనూ సిగరెట్లు తాగరాదని నిబంధనలు విధించింది. ఈ నిబంధన అక్టోబర్ 2న గాంధీజయంతి రోజు నుంచి అమలులోకి వచ్చింది. సిగరెట్టు త్రాగనిదే వుండలేని ధూమపాన ప్రియులకు ప్రభుత్వ ఉత్తర్వు కష్టాలు తెచ్చిపెట్టింది. పోలీసులు మాత్రం ఈ నిబంధనను ఆసరా చేసుకొని తమ జేబులు నింపుకొంటున్నారు. ముఖ్యంగా బార్‌లకు వచ్చే వారిపై వీరి కన్ను పడింది. మద్రాస్ బస్టాండ్ వద్ద గల పెద్ద బార్లకు మఫ్టీలో వస్తున్న కానిస్టేబుళ్లు మందుకొట్టే వారిని గమనిస్తూ అలవాటు ప్రకారం సిగిరెట్టు వెలిగించిన వారిని పట్టుకొని, బెదిరించి డబ్బులు గుంజుతున్నారు. కేసు పెట్టమంటారా, అడిగినంత డబ్బులు ఇస్తారా అని దబాయిస్తుండడంతో ఈ బార్లకు వచ్చే వారు భయపడిపోయి పోలీసులు అడిగినంత సమర్పించుకొంటున్నారట. ఒకస్థాయి కల్గిన వారు మాత్రమే వచ్చే బార్లకు మఫ్టీలో వస్తున్న కానిస్టేబుళ్లు 500 నుంచి వెయ్యి రూపాయల వరకు దండు కొంటున్నారు.



# పెద్దాసుపత్రిలో అధ్వాన్నపు భోజనం

కూటి కోసం కోటి విద్యలన్నారు. కానీ దాన్ని కాజేసేందుకు కోటి దారులను వెతుకుతున్నారు. పేద రోగులకు అందాల్సిన ఆహారాన్ని అప్పనంగా ఆరగిస్తున్నారు. ప్రభుత్వం విదిల్చేదే కొంత అయితే అందులోనూ కక్కుర్తి ప్రదర్శిస్తూ రోగుల పొట్టలు కొడుతున్నారు. వారు మరింత అనారోగ్యం పాలయ్యేలా చేస్తున్నారు. నెల్లూరు పెద్దాసుపత్రిలో రోగులకు మూడు పూటలా అందించాల్సిన ఆహారాన్ని కాకులకు విదిల్చినట్లు కాసింత మాత్రమే ఇస్తున్నారు. ఇదేమిటంటే ముష్టి 15

### ఆకలితో నకనకలాడుతున్న రోగులు

రూపాయలకు ఏమొస్తుందని కాంట్రాక్టర్ చిటపటలాడుతున్నాడు. దీనివల్ల పెద్దాసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా చేరే వారు వీలైతే బయటనుంచి తెచ్చుకొని తినడం, లేకపోతే కడుపులో కాళ్ళు పెట్టుకొని అర్ధాకలితో కాలం గడపడక తప్పడం లేదు. పెద్దాసుపత్రిలో ప్రతి రోజూ ఉదయం రెండు చిన్న గరిటలతో ఉప్మా మధ్యాహ్నం ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల పప్పు పెడుతున్నారు. రాత్రి కూడా ఉడికీ ఉడకని అన్నంలో దారు పోస్తారు. పెద్దాసుపత్రిలో రోగులకు

తొరవ 14వ పేజీలో



# విటమిన్ 'సి' మాత్రల కొరత

నెల్లూరు నగరంలో విటమిన్ సి మాత్రలు దొరకడం లేదు. సి విటమిన్ మాత్రలు ప్రతి ఒక్కరికీ అవసరం అవుతాయి. శరీరానికి ఎంతో ఉపయోగకరమైన, అవసరమైన సి విటమిన్ మందులను డాక్టర్లు విరివిగానే రాస్తుంటారు. చిన్న చిన్న జబ్బులకు ఇవి బాగా పనిచేస్తాయి. అలాంటి మాత్రలు నెల రోజులకు పైగా జిల్లాకు సరఫరా లేక

### ఇదేమి రాజ్యం?

పోవడంతో జిల్లావ్యాప్తంగా ఎక్కడచూసినా, ఏ మందుల షాపులో అడిగినా విటమిన్ సి టాబ్లెట్లు, మందులు దొరకడం లేదు. సప్లై లేకపోవడంతో మందులు దొరకడం లేదని మందుల వ్యాపారులు చెప్తున్నారు. అవసరమైన మందులను ఎందుకు ఉత్పత్తి చేయడం లేదో ఆయా కంపెనీలకే తెలియాలి. మొత్తం మీద ఎక్కువగా వాడే సి విటమిన్ మందులు దొరక్కపోవడం విడ్డూరంగా వుంది.

### బిజెపి సంకల్ప యాత్ర

భారతీయ జనతా పార్టీ చేపట్టిన బిజెపి సంకల్ప యాత్ర జిల్లాలోని పలు ప్రాంతాల గుండా 5వ తేదీ జిల్లా కేంద్రానికి చేరుకొంది. ఈ సంకల్ప యాత్రలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యులు హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సరైన పాలన అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగిపోయాయన్నారు. పెట్రోల్, డీజిల్

తొరవ 14వ పేజీలో



# అబ్బురపరిచే విన్యాసాలు చేసే అరవ దాసు

ఏదైనా సాధించాలన్న తపన, అనుకొన్న లక్ష్యాన్ని చేరుకోవాలన్న దృఢచిత్తం వుంటే ఎలాంటి ఇబ్బందులనైనా అధిగమించి శభాష్ అన్పించుకో వచ్చని నిరూపించాడు నెల్లూరు కపాడిపాళానికి చెందిన అరవ దాసు. నిరుపేద కుటుంబానికి చెందిన అరవదాసు వృత్తి మంచాలు అల్లడమైనా అతని ధ్యాసంతా ఎవరు చేయని క్లిష్టతరమైన విన్యాసాలను, సాహసకృత్యాలను చేసి పది మందిలో పేరు తెచ్చుకోవాలని, జిల్లా పేరు ప్రతిష్ఠలు ఇనుమడింప చేయాలన్నదే. ఇందుకోసం పేదరికం అడ్డు వస్తున్నా, ఆర్థిక ఇబ్బందులు ఆటంకం కల్గిస్తున్నా మనోనిబ్బరాన్ని కోల్పోకుండా అసమాన్య కృత్యాలను ఎంతో సాహసోపేతంగా, ఒళ్లుగగుర్పొడిచేలా చేయడం అరవదాసుకు కొట్టినపిండి. పేద కుటుంబంలో జన్మించినా తనకు చేతనైన మం



అరవదాసును అభినందిస్తున్న పాత కలెక్టర్ ఎం.రవిచంద్ర.

తరువ 14వ పేజీలో

# జైన్‌గోల్డ్ డ్రాలో విజేతలకు వెండి బహుమతులు

వ్యాపారం అంటేనే లాభార్జనతో కూడుకున్నది. అందులోనూ బంగారు వ్యాపారంలో



ధనం కన్నా నమ్మకమే పెట్టుబడి. కస్టమర్లకు నాణ్యమైన బంగారాన్ని అందించడం ద్వారా వారి ఆదరాభిమానాలను సంపాదించుకొని సంస్థను అభివృద్ధి పథంలో నడపడం వ్యాపార సూత్రం. తమ అభివృద్ధికి కారకులైన కస్టమర్లను గౌరవించి, వారికి బహుమతులను అందజేయడం వారిని సంతృప్తిపరచడం కోసం రకరకాల ఆఫర్లను, లక్కీ డ్రాలను నిర్వహిస్తుంటారు వ్యాపారులు. అలాంటి ఆలోచనలకు రూపమిచ్చి తనపై నమ్మకముంచి వ్యాపారాభివృద్ధికి తోడ్పడిన కస్టమర్లకు బహుమతులను అందజేయడం కోసం లక్కీ డ్రాలను నిర్వహిస్తోంది ఆచారివీధిలోని జైన్‌గోల్డ్. ఐదు వారాల పాటు వారం వారం డ్రా నిర్వహించి మొత్తం 12.5కేజీల వెండిని విజేతలకు అందజేయనుంది. ప్రతి డ్రాలో పదిమందికి ఒక్కొక్కరికి 1/4 కేజీల వెండిని అంద

తరువ 14వ పేజీలో






# మాదాల జానకిరాం మహా పాదయాత్రకు మహాదరణ!

ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని మెట్టప్రాంతాలకు నాగార్జునసాగర్ జలాలను అందించాలని కోరుతూ మాజీ మంత్రి మాదాల జానకిరామ్ మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టి దిగ్విజయంగా పూర్తి చేశారు. సెప్టెంబరు 22వ తేదీన ప్రారంభమైన మహా పాదయాత్ర రెండు వారాలపాటు సాగింది. మొత్తం 256 గ్రామాల మీదుగా 350 కిలోమీటర్లు కాలినడకన తిరిగారాయన. సాగర్ జలాల సాధన సమితి కన్వీనర్‌గా పాదయాత్ర చేపట్టిన జానకిరామ్‌కు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. కురిచేడు గ్రామం జవహర్ కెనాల్ వద్ద 22వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఈ పాదయాత్ర మొదలైంది. మాదాల అయ్యప్పదీక్ష ధరించి ఇందులో పాల్గొనడం విశేషం. బూదనంపాడు, రాజంపల్లి, మర్రిపూడి, జువ్విగుంట, పెట్లూరు, కామేపల్లి, చిర్రకూరుపాడు, కందుకూరు, పొన్నలూరు, కె.అగ్రహారం, మారెళ్ల, పెద్దయార్లపాడు, మోపాడు, గుండుపల్లి, పామూరు, వరికుంటపాడు, నర్రవాడల మీదుగా పలు గ్రామాలను తాకుతూ కావలి వద్ద యాత్ర ముగిసింది. ఈ సందర్భంగా మాదాల జానకిరామ్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా మెట్టప్రాంత ప్రజలకు సాగర్ జలాలు అందక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



> ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని మెట్ట ప్రాంతాలకు నాగార్జునసాగర్ జలాలను అందించాలని రెండువారాల పాటు 350 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన మాజీమంత్రి మాదాల జానకిరాం ఈ సమస్యపై జనాన్ని జాగృతం చేయగలిగారు.



ఆత్మకూరు, కావలి, ఉదయగిరిలతో పాటు గతంలో నెల్లూరు జిల్లాలో వుండి, ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో వున్న కొండెపి, పొదిలి, కందుకూరు ప్రాంతాలకు సాగర్ జలాల అవసరం ఎంతో వుందన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఇందిరాగాంధీ ప్రారంభించారన్నారు. కరువుతో అల్లాడుతున్న ఈ ప్రాంతాలకు సాగర్ జలాలను అందించాల్సి వుండగా ఆ దిశగా ఎవ్వరూ

తరువ 14వ పేజీలో




FOUNDER & 1ST MANAGING DIRECTOR
AP STATE SEEDS DEVELOPMENT CORPORATION
జననం : 19-10-1920 మరణం : 6-10-2008

పుట్టపర్తి నిస్వార్థ సేవకులు
శ్రీ మన్నెం ధన్వంత్రిరెడ్డి గారి
ఆత్మశాంతి కొరకు
భగవాన్ శ్రీశ్రీశ్రీ
సత్యసాయిబాబా వారి
దివ్య ఆశీస్సులు కోరుతూ...

శ్రద్ధాంజలి

వదిన
డాక్టర్ మన్నెం శ్రీనివాస కౌసల్యమ్మ

మరదలు
మన్నెం సంయుక్త

అన్నకోడలు
మన్నెం పుష్పలత

మనుమరాండ్రు
మన్నెం అపర్ణ, కొండా శ్రీవల్లి - సునీల్‌కుమార్‌రెడ్డి

మనుమడు
మన్నెం జీవన్‌శేఖర్‌రెడ్డి మరియు కుటుంబసభ్యులు

ఆనంవారి వీధి, నెల్లూరు.




Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.